ప్రజావాణి గొప్ప కార్యక్రమం

సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 24: ప్రజావాణి గొప్ప కార్యక్రమమని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె అర్జీలు స్వీకరించారు. భూ సంబంధిత, డబుల్‌బెడ్‌రూమ్, ఆసరా పింఛన్లకు సంబంధించి మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో నాగరాజమ్మ,డీఆర్డీఏ పీడీ జయదేవ్‌ఆర్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

మిరుదొడ్డి, జూన్ 24 : ఫర్టిలైజర్ దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ధర కంటే అదనం డబ్బులకు విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మిరుదొడ్డి ఏవో బోనాల మల్లేశం అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు రసీదులు తీసుకోవాలని సూచించారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

సిద్దిపేట అర్బన్, జూన్ 24 : ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో మొత్తం 4,622 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 2,649 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 57శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో 2,169 మంది బాలురు పరీక్ష రాయగా, 1,111 మంది ఉత్తీర్ణులు కాగా 51శాతం ఉత్తీర్ణత నమోదైంది. 2,453 మంది బాలికలకు.. 1,538 మంది ఉత్తీర్ణులు కాగా.. 63శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొత్తం 2,967 మంది పరీక్ష రాయగా, 1,438 మం ది ఉత్తీర్ణులు కాగా.. 48 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో 1,964 బాలురు పరీక్ష రాయగా, 807 మంది ఉత్తీర్ణులై 48 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. 1,273 మంది బాలికలకు 631 మంది ఉత్తీర్ణులై 50శాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు.

'గృహజ్యోతి'ని సక్రమంగా అమలుచేయాలి

మిరుదొడ్డి, జూన్ 24 : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయకపోవడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు అన్నారు. గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలు మాకు రావడం లేదని సోమవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ఆయా గ్రామాల లబ్ధిదారులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అధికార పగ్గాలు చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా ప్రజలకు గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలు అందడం లేదన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై కొందరు నేతలు విమర్శలు చేయడం మానుకోవాలని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు సత్యం, చిరంజీవి, రాధాకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'మల్లన్న' ఆలయ ఉద్యోగులకు మెమోలు జారీ

చేర్యాల, జూన్ 24 : కొమురవెల్లి ఆలయంలో ఆదివారం కొట్టుకున్న ఏఈవో గంగా శ్రీనివాస్, ఆలయ విద్యు త్ విభాగం ఏఈ బ్రహ్మాండ్లపల్లి అంజయ్య, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌కు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఏ.బాలాజీ సోమవారం మెమోలు జారీ చేశారు. ఆలయంలో విధులు నిర్వహించే ఏఈవో శ్రీనివాస్, ప్లంబర్ విజయ్‌కుమార్ ఇటీవల విధులకు రాకున్నా వచ్చినట్లుగా హాజరుపట్టికలో సంతకాలు చేసుకున్నారు. విధులకు రాకుండానే సంతకాలు చేసిన ఫొటోలు తీసిపెట్టుకున్న ఏఈ అంజయ్య సెల్‌ఫోన్‌లో ఫొటో తీసుకుని మీడియాకు ఇచ్చాడని ఆరోపిస్తూ ఆయనతో వాగ్వాదానికి దిగడంతో గొడవ పెద్దగైనట్లు సమాచారం. ఆలయంలో జరిగిన పంచాయతీలో అస్వస్థతకు గురైన ఏఈ సిద్దిపేటలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతున్నా డు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మెమోలు జారీ చేయడంతో ఆలయ ఉద్యోగుల్లోఆందోళన మొదలైంది. దశబ్దాలుగా ఒకే ఆలయంలో విధులు నిర్వహిస్తుండడంతో ఆలయ ఉద్యోగుల్లో ఐక్యత, విధుల పట్ల అంకితభావం లేదని, వెంటనే ఆలయంలో పనిచేస్తున్న స్థానికులతో పాటు లాంగ్‌స్టాండింగ్ ఉద్యోగులను బదిలీ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మిగులు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

చేర్యాల, జూన్ 24 : విద్యాశాఖలో జరుగుతున్న బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో ఉపాధ్యాయులు జాయిన్ కాకుండా మిగిలిన పోస్టులను తక్షణమే భర్తీచేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోడిపల్లి ప్రశాంత్‌కుమార్ కోరారు.సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు ఉపాధ్యాయులు రెండు,మూడు సబ్జెక్టుల ఉద్యోగోన్నతులకు ఎంపిక అయ్యారని, వారు కోరుకున్న సబ్జెక్టును మినహాయించి ఎంపిక చేసుకొని మిగతా సబ్జెక్టుల్లో వారి పేర్లు తొలిగించి తర్వాత స్థానంలో ఉన్న ఉపాధ్యాయులతో ఈ షెడ్యూల్‌లోనే ఉద్యోగోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలని కోరారు. లేని పక్షంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులు ఒక సబ్జెక్టులో జాయిన్ అయి మిగతా సబ్జెక్టుల్లో జాయిన్ కాకుండా ఉండడం వల్ల ఆయా పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పదేండ్ల తర్వాత చేపట్టిన ఉద్యోగోన్నతుల ప్రక్రియలో ప్రమోషన్ వస్తుందన్న ఆశతో ఉన్న ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.తక్షణమే ఉద్యోగోన్నతుల మిగులు పోస్టుల వివరాలు సేకరించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

చేర్యాల, జూన్ 24 : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఐశ్వర్యకు సంఘ సేవకుడు విజయ్‌కుమార్ రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఐశ్వర్య తండ్రి రెండేండ్ల క్రితం మృతి చెందడంతో తల్లి విద్యార్థిని చదివించలేకపోతున్న విషయాన్ని సంఘ సేవకులు అందె విజయ్‌కుమార్ దృష్టికి రావడంతో విద్యార్థిని ఉన్నత విద్య అభ్యసించే వరకు ఆర్థిక సహాయం అందిస్తానని బాధ్యత తీసుకున్నారు.ఇచ్చిన మాటకు అనుగుణంగా ఐశ్వర్యకు రెండో సంవత్సరం ఫీజు రూ.35 వేలు అందజేశారు. నిరుపేద విద్యార్థిని ఆదుకుంటున్న విజయ్‌కుమార్ స్నేహ దంపతులను పలువురు అభినందించారు.

హామీలు అమలు చేసి మాట్లాడండి

గజ్వేల్, జూన్ 24: ఆగస్టు 15వ తేదీ లోగా రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీతో పాటు ఆరు గ్యారెంటీల్లోని 13హామీలు అమలుచేసి కాంగ్రెస్ నాయకులు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన సవాల్‌కు హరీశ్‌రావు సిద్ధంగా ఉన్నారని దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించాలన్నారు. ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలో మొదటి ఐదు స్థానాల్లో పోటీ పడితే ఇప్పుడు ఏపీతో పోటీ పడి సీఎం రేవంత్‌రెడ్డి పనిచేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నాయకులు రమేశ్‌గౌడ్, అహ్మద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీలు అమలు చేయాలి


వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 24: కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలు, 13 హామీలను ప్రజలకు చెప్పిన తేదీ లోపు అమలు చేయాలని, లేని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు భరోసాలో రైతులు, కౌలు రైతులకు తక్షణమే రూ.15వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు రూ 12వేలు, వరి క్వింటాల్‌కు రూ.500 బోనస్, కొనుగోలు చేసిన వరిధాన్యం సొమ్మును వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. పేదలకు రూ. 5 లక్షలు, ఇంటిస్థలం మంజూ రు చేయాలని, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం,రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. 200లోపు యూనిట్ల వరకు ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ ఇవ్వాలన్నారు.

ఆయిల్‌పామ్‌సాగు ప్రోత్సాహక నిధులు విడుదల

సిద్దిపేట అర్బన్, జూన్ 24 : జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు విడుదల చేసిందని జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ తెలిపారు. జిల్లాలో 2022 సంవత్సరంలో మొత్తం 1,770 మంది రైతులు 5,200 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన రెండో సంవత్సరం నిధులు రూ.1.76 కోట్ల ను విడుదల చేసినట్లు తెలిపారు. ఇవి రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 11 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని.. గెలల ఉత్పత్తి కూడా ప్రారంభమైందని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా చురు గ్గా జరుగుతున్నాయని, ఆయిల్‌పామ్ సాగుకు ప్రభు త్వం డ్రిప్ పరికరాలపై రాయితీ ఇవ్వడంతో పాటు సాగు ప్రోత్సాహకం కూడా ఇస్తున్నందున ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె సూ చించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి

ఇందూర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట అర్బన్, జూన్ 24 :జిల్లా కేంద్రంలో జరుగుతున్న టీజీపీఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ పరీక్షా కేంద్రాలను సోమవారం అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు వెరిటస్ అండ్ విర్టస్ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సెంటర్, ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని రెండు పరీక్షా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. సోమవారం జరిగిన పరీక్షకు మొత్తం 510 మంది అభ్యర్థులకు.. 378 మంది అభ్యర్థులు హాజరుకాగా 132 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చూడాలని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు సూచించారు. మొదటి సెషన్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష ఉండగా.. 8.30 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని, రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉండగా.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు.

ఎమ్మెల్యే పల్లాకు ఘన స్వాగతం

ఎమ్మెల్యే పల్లాకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జూన్ 24 : విదేశీ పర్యటన పూర్తి చేసుకుని సోమవారం హైదరాబాద్‌కు చేరుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చేర్యాల ప్రాంత బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అమెరికా పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఎమ్మెల్యే పల్లాతో పాటు ఆయన సతీమణి నీలిమ, కొడుకు అనురాగ్ పల్లాకు నియోజకవర్గ నాయకులు పూలబొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన నాయకులు

కొమురవెల్లి, జూన్ 24 : అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ కొమురవెల్లి మండల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను కలిసి వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తలారి కిషన్, ఏర్పుల మహేశ్, బొడిగం కృష్ణారెడ్డి, గొల్లపల్లి కిష్టయ్య ఉన్నారు.

'మల్లన్న' ఆలయ ఉద్యోగుల పై కేసు నమోదు

చేర్యాల, జూన్ 24 : కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉద్యోగులు ఏఈవో గంగా శ్రీనివాస్, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్ పై కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.ఆలయ కరెంట్ విభాగం ఏఈ బ్రహ్మాండ్లపల్లి అంజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈవో కార్యాలయంలో ఆలయ సమస్యలు తదితర వాటి పై సమీక్ష సమావేశం ఉండడంతో తనను పిలిపించి ఏఈవో, ప్లంబర్ తన పై దాడిచేశారని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఈ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.ఈ విషయమై ఆలయ ఏఈ అంజయ్య విలేకరులతో మాట్లాడుతూ సాటి ఉద్యోగిననే మానవత్వం లేకుండా వారికంటే వయస్సులో పెద్దవాడినైన తన పై దాడి చేయడంతో తాను మానసికంగా కుంగిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయంలో కొంతమందికి విధుల్లో ఓ న్యాయం, మరి కొంత మందికి మరో న్యాయం ఉందనే విషయాన్ని ప్రస్తావించినందుకు తన పై కక్షగట్టి వారిద్దరు దాడి చేశారని వాపోయాడు.

ఆలయంలో ఘటన పై కమిషనర్ ఆరా

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ఉద్యోగుల మధ్య జరిగిన ఘటన పై రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు ఆరా తీసినట్లు తెలిసింది.క్రమశిక్షణతో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు ఏకంగా ఆలయ ఈవో సమక్షంలో దాడులు చేసుకోవడం, వాగ్వాదానికి దిగడం పై సమగ్రంగా నివేదిక పంపించాలని ఆలయవర్గాలను ఆదేశించినట్లు సమాచారం. ఆలయవర్గాలు కమిషనర్ ఆరా తీసిన విషయం, నివేదిక పంపించాలని ఆదేశించిన విషయాన్ని గోప్యంగా ఉంచారు..

మహాసముద్రం గండిని పరిశీలించిన మంత్రి


మహాసముద్రం గండిని పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

హుస్నాబాద్‌రూరల్, జూన్ 24: మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ పరిధిలోని మహాసముద్రం గండి ప్రాజెక్టును సోమవారం కలెక్టర్ ఎం.మనుచౌదరితో కలిసి రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎత్తైన గుట్టల మధ్య ఉన్న మహాసముద్రం గండి ప్రాజెక్టును చూసేందుకు పర్యాటకులు వస్తుంటారని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాం తాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు టూరిజం శాఖ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. మహాసముద్రం గండిని చూసేందుకు వచ్చే రోడ్డు మార్గం, చెరువు నుంచి నీరు వదిలే తూము మార్గం, మత్తడి ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, పలుశాఖల ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

పదవుల కోసమే కాంగ్రెస్ నాయకుల తాపత్రయం


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, జూన్ 24: పదవుల కోసమే కాంగ్రెస్ నాయకులు తాపత్రయం పడుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు పాల సాయిరామ్ ఆరోపించారు. సోమవారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్లు సాయన్నగారి సుందర్, సద్ది నాగరాజురెడ్డి, సాయికుమార్, పూర్ణిమా ఎల్లయాదవ్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నిమ్మ రజినీకాంత్‌రెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే కమిటీల పేరిట కాలయాపన చేయడమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలు కోరిన ప్రతీసారి మంత్రి పదవిని, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన ఘనత ఎమ్మెల్యే హరీశ్‌రావుకే దక్కిందన్నారు. కేవలం ప్రభుత్వం రుణమాఫీ ప్రకటన చేయగానే కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు విసిరిన సవాల్‌ను వినకుండా కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు వచ్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీతో పాటు, ఆరుగ్యారెంటీలు, 13 హామీలు అమలు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పారన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు తన రాజీనామాలేఖతో గన్‌పార్క్ వద్దకు వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం మాట మాట్లాడకుండా తోక ముడిచారన్నారు. రెండు లక్షల రుణమాఫీ పై ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బొమ్మ ఉందనే సాకుతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, విద్యార్థులకు పుస్తకాలను ఆపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ధర్పల్లి శ్రీనివాస్, సామల్ల సాయి ప్రేమ్, వెంకట్, రాయుడు, రాజు, పయ్యావుల శ్యామ్‌యాదవ్, నరేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ

సిద్దిపేట అర్బన్, జూన్ 24 : రోడ్ల నిర్మాణంలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం రెండో రోజు ఆమె అధ్యక్షతన 5వ (స్త్రీ,శిశు సంక్షేమం), 6వ (సాంఘిక సంక్షేమం),7వ (పనులు), 1వ స్థాయి(ఆర్థిక, ప్రణాళిక) సంఘ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. జిల్లాలోఅన్ని సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో వినియోగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఎలాంటి అంతరాయం లేకుండా మిషన్ భగీరథ నీరు అందించాలని అందుకోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఇబ్బందులు ఎదురు కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్ల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించాలి

పిల్లలకు అర్థమయ్యే విధంగా అంగన్‌వాడీ టీచర్లు బోధించాలని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా సులువైన పద్ధతిలో వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి శారద, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల డ్రామాలు చెల్లవు


సిద్దిపేట త్రీటౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకులు

సిద్దిపేట అర్బన్, జూన్ 24 : కాంగ్రెస్ నాయకులకు సరైన అవగాహన లేకనే నానా రకాలుగా హడావుడి, అలజడులు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ యూత్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు రజనీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ యువజన నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అంతకుముందు సుడా కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సృష్టించిన అలజడిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేటలో కొంత మంది కాంగ్రెస్ నాయకులు స్వలాభం కోసం అలజడులు సృష్టిస్తున్నారని.. సుడా కార్యాలయానికి సంబంధించి అన్ని వ్యవహారాలు ఆన్‌లైన్‌లో జరుగుతాయని.. ముందు ఇది తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. సుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఆధీనంలోనే సుడా కార్యాలయం ఉంటుందని.. అది తెలియకుండా ఫైళ్లు తరలించారని.. అందులో మాజీ సుడా చైర్మన్ హస్తం ఉందని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏది పడితే అది ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు పెరిక బాబు, వెంకట్, సాయి ప్రేమ్, శ్యామ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

హుస్నాబాద్, జూన్ 24: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని గౌరవెల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్యోతి అన్నారు. సోమవారం అక్కన్నపేట మండలం గౌరవెల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ప్రాంతీయ క్రీడాకారుల ఎంపిక పోటీలను మెడిసిన్ బాల్ విసిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణను అలవాటు చేస్తాయన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 27నుంచి 30వ తేదీల్లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిక పోటీల మండల కన్వీనర్ జంగపల్లి వెంకటనర్సయ్య, ఉపాధ్యాయులు రామన్‌బాబు, చంద్రారెడ్డి, ఆడెపు శ్రీనివాస్, పీఈటీ ఓంప్రకాశ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీపీ తీరు పై ఎంపీటీసీల ఆందోళన

మిరుదొడ్డి, జూన్ 24 : ఎంపీపీ గజ్జల సాయిలు ఎంపీటీసీలను అగౌరపరుస్తూ మోసం చేశాడని ఆరోపిస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి ఎంపీటీసీలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడారు. జూలై 3వ తేదీన ఎంపీటీసీల పదవీ కాలం ముగుస్తున్నందున సోమవారం ఎంపీపీ గజ్జల సాయిలు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారన్నారు. స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులను రూ.17 లక్షల 89 వేలను ఎంపీపీతో సహా ఒక్కో ఎంపీటీసీలకు కలిపి రూ.75 వేలు చొప్పున గ్రామాల అభివృద్ధికి నిధులు తీసుకోవాలని తీర్మాన పత్రాలపై సంతకాలు చేశారు. లంచ్‌టైమ్‌లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎంపీపీ నేను మళ్లీ వస్తానని చెప్పి సాయంత్రం ఐదు గంటలు దాటినా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోలేదన్నారు. దీంతో ఎంపీపీ తమను మోసం చేశాడని ఆరోపిస్తూ ఆందోళనకు దిగినట్లు ఎంపీటీసీలు తెలిపారు. ఐదు గంటల సమయం కాగానే ఎంపీడీవో జి.గణేశ్ రెడ్డి ఇంటికి వెళ్తున్న సమయంలో నిధుల ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వాలని ఎంపీటీసీలు ఎంపీడీవోను అడిగారు. ఎంపీపీ ఇవ్వమంటే నేను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానంటూ ఎంపీటీసీలకు చెప్పాడు. దీంతో చేసేదేమి లేక ఎంపీటీసీలు తమ అసహనం వ్యక్తం చేస్తూ ఆందోళన విరమించుకొని 25వ తేదీన మళ్లీ వస్తామని వెళ్లిపోయారు.

పాలకేంద్రం అధ్యక్షుడిగా రాజిరెడ్డి

కోహెడ,జూన్ 24: కోహెడ మండలం శ్రీరాములపల్లి కరీంనగర్ మిల్క్‌ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ పాలకేంద్రం అధ్యక్షుడిగా గడ్డం రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన పాలకేంద్రం సర్వసభ్యసమావేశంలో భాగంగా ఎన్నిక జరిగింది. డైరెక్టర్లుగా గొర్ల ముత్యాలు, కొమ్మిడి మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నిక నిర్వాహకుడిగా డెయిరీ పర్యవేక్షకుడు భాస్కర్‌రెడ్డి వ్యవహరించారు. పాలకేంద్రం డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

పాలఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి

హుస్నాబాద్, జూన్ 24: హుస్నాబాద్‌లోని విజయ పాల ఉత్పత్తిదారుల సరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కాయిత బాల్‌రెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పదవీకాలం ముగిసిన ఇద్దరు డైరెక్టర్ల స్థానంలో కొత్తగా ఇద్దరి నియామకానికి ఎన్నికలు జరిగాయి. గొర్ల సాంబరాజు, కంభం రవీందర్ గెలుపొందారు. అనంతరం తొమ్మిది మంది డైరెక్టర్లు కలిసి బాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘం మహాసభలో లాభనష్టాలు, రైతుల సమస్యలపై చర్చించారు. అత్యధికంగా పాలు పోసిన రైతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


పూదరి వజ్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తదితరులు

హుస్నాబాద్, జూన్ 24: హుస్నాబాద్ పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. రేణుకా ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ తల్లి పూదరి వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పరామర్శించారు. సీనియర్ జర్నలిస్టు బొద్దున రవీందర్ తండ్రి బొద్దున రంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా రవీందర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు ఎండీ అన్వర్, తిరుపతిరెడ్డి, గోవిందు రవి, బీలూ నాయక్, ఆకుల వెంకట్, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, సత్యంనాయక్ ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ) | చేర్యాల్ బ్రాంచ్

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
శ్రీ దొమ్మాట అంజయ్య, తండ్రి శ్రీ దొమ్మాట యాదయ్య (రుణగ్రహీతలు) మరియు శ్రీ తలపల్లి బాల్‌రాజ్ గౌడ్ తండ్రి తలపల్లి యాదగిరి (సహ-రుణగ్రహీత) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల్ బ్రాంచ్‌కు బకాయి రూ. 8,44,594.91(ఎనిమిది లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల తొంభై నాలుగు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల్ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన 26.07.2024న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రిజర్వు ధర: రూ. 14,73,000/- మరియు బయానా: రూ. 1,47,300/-.
రుణగ్రహీత : శ్రీ దొమ్మాట అంజయ్య, తండ్రి శ్రీ దొమ్మాట యాదయ్య, ఇంటి నం. 3-76, కొమురవెల్లి గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా - 506355. సహ-రుణగ్రహీత : శ్రీ తలపల్లి బాల్‌రాజు గౌడ్, తండ్రి తలపల్లి యాదగిరి, ఇంటి నం. 10-76/9, కొమురవెల్లి గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా - 506355
న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: శ్రీ దొమ్మాట అంజయ్య, తండ్రి శ్రీ దొమ్మాట యాదయ్యకు చెందిన, సబ్-రిజిస్ట్రార్ చేర్యాల్, రెవెన్యూ జిల్లా సిద్దిపేట, సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్, జిల్లా రిజిస్ట్రార్ మెదక్ పరిధిలో సిద్దిపేట జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలో సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి గ్రామం & మండలం వద్ద గల 129.17 చదరపు మీటర్లకు సమానమైన 154.5 చదరపు గజాల మొత్తం విస్తీర్ణం, సర్వే నం. 1/A, ప్లాట్ నం. 51లో నివాస భూమి మరియు ఆర్.ఆర్.సి. భవనం. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం: 24 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.50, పడమర: ప్లాట్ నం.52.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in, http://www.ibapi.in & సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా www.mstcecommerce.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
తేది: 24.06.2024 | అధీకృత అధికారి
ప్రదేశం: చేర్యాల్

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ) | చేర్యాల్ బ్రాంచ్

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
శ్రీ బియ్య కణకయ్య తండ్రి ఐలయ్య (రుణగ్రహీత) మరియు శ్రీ బియ్య అశోక్ కుమార్ తండ్రి కనకయ్య (సహ-రుణగ్రహీత) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖకు బకాయి రూ. 13,96,116 (పదమూడు లక్షల తొంభై ఆరు వేల ఒక వంద పదహారు రూపాయలు మాత్రమే) + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల్ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన 26-07-2024న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర రూ. 18,84,000/- మరియు బయానా: రూ. 1,88,400/-. రుణగ్రహీత: శ్రీ బియ్య కనకయ్య తండ్రి ఐలయ్య, ఇ.నెం.28-87, యాదవ నగర్, చేర్యాల గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా, పిన్ కోడ్ 506223, సహ-రుణగ్రహీత: శ్రీ బియ్య అశోక్ కుమార్ తండ్రి కనకయ్య, ఇ.నెం.28-87, యాదవ నగర్, చేర్యాల గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా, పిన్ కోడ్ 506223.
న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట రెవెన్యూ జిల్లా, చేర్యాల రెవెన్యూ మండలం, జి.పి.చేర్యాల, చేర్యాల గ్రామం వద్ద మొత్తం 231.6 చ.గజాలు విస్తీర్ణం, డోర్ నెం.28-84/5 కలిగిన ఇల్లు (గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనం 527 చ.అ.తో సహా) సరిహద్దులు: తూర్పు: కందూరి రాయుడు ఖాళీ ప్రదేశం, పడమర: రోడ్, ఉత్తరం: తుప్పత్రి రాములు ఇల్లు మరియు ఖాళీ భూమి, దక్షిణం: కుర్మ సొసైటీ బిల్డింగ్.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in, http://www.ibapi.in & సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా www.mstcecommerce.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
తేది: 24-06-2024 | అధీకృత అధికారి
ప్రదేశం: చేర్యాల్

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.